Universal
UNIVERSAL CORPORATION

# యూనివర్సల్ కార్పోరేషన్ మానవ హక్కుల విధానం

## పరిచయం మరియు విధాన ప్రకటన

మా ఉద్యోగులు, మా సరఫరా గొలుసులోని పక్షాలు మరియు వారి సమాజాల్లోని వ్యక్తుల మానవ హక్కులను గౌరవించే వ్యాపార పద్ధతులకు యూనివర్సల్ కట్టుబడి ఉంది. వ్యాపారం మరియు మానవ హక్కులకు సంబంధించి UN మార్గదర్శక సూత్రాలు ("UN మార్గదర్శక సూత్రాలు") మరియు ప్రాథమిక సూత్రాలకు సంబంధించి అంతర్జాతీయ కార్మిక సంస్థ ప్రకటన మరియు పని ప్రదేశంలో హక్కులనేవి ("ILO ప్రాథమిక సూత్రాలు") అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన మానవ హక్కుల కోసం అవసరమైన మద్దతు అందిస్తాయి. మా కార్యకలాపాలు మరియు సరఫరా గొలుసులో వాస్తవ మరియు సంభావ్య మానవ హక్కుల ప్రభావాలు గుర్తించడం మరియు మదింపు చేయడం మరియు వాటిని బలోపేతం చేయడం, సర్దుబాటు చేయడం లేదా మానవ హక్కుల మీద ప్రభావాలను నిరోధించడం, తగ్గించడం మరియు సరిచేయడం కోసం UN మార్గదర్శక సూత్రాలు మరియు ILO ప్రాథమిక సూత్రాలకు అనుగుణంగా మానవ హక్కుల మీద శ్రద్ధ వహించడమనేది యూనివర్సల్ విధానం. మా ప్రవర్తనా నియమావళి, మా అవినీతి నిరోధక సమ్మతి మాన్యువల్, మరియు మా వ్యవసాయ కార్మిక పద్ధతుల కోడ్‌కి పరిమితం కాకుండా, ఇలాంటి కార్యక్రమాలు మరియు పద్ధతులనేవి అదనంగా ఉంటాయి.

## ఈ పాలసీ అమలు మరియు పరిధి

ఈ విధానం మా డైరెక్టర్ల బోర్డ్ ద్వారా ఆమోదం పొందినది మరియు మా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మరియు ఇతర మేనేజ్‌మెంట్ సభ్యులతో కలిసి మా నామినేటింగ్ మరియు కార్పొరేట్ గవర్నెన్స్ కమిటీ ద్వారా మా డైరెక్టర్ల బోర్డ్ ద్వారా ఇది పర్యవేక్షించబడుతుంది. యూనివర్సల్ కార్పొరేషన్‌లోని ప్రతి అధికారి, డైరెక్టర్ మరియు ఉద్యోగికి లేదా దాని అనుబంధ సంస్థలన్నింటికీ ఇది వర్తిస్తుంది. అతను లేదా ఆమెతో పాటు వారి తోటి అధికారులు, డైరెక్టర్లు మరియు ఉద్యోగులు అంటూ ప్రతిఒక్కరూ వారి కార్యకలాపాల సమయంలో ప్రాథమిక మానవ హక్కులు పాటించేలా చూడాలి. అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన మానవ హక్కులు పరిరక్షణ కోసం ఈ పాలసీ సూత్రాలకు అనుగుణంగా మా సరఫరాదారులు మరియు సరఫరా గొలుసులోని ఇతర భాగస్వాములు కూడా కృషి చేస్తారని మేము ఆశిస్తున్నాము.

## మానవ హక్కుల మదింపు

మా కార్యాచరణ నిర్వహణ మరియు సరఫరా గొలుసు ద్వారా ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సంభవించే ఏదైనా వాస్తవ లేదా సంభావ్య మానవ హక్కుల ప్రభావాలు గుర్తించడం, మదింపు చేయడం, నిరోధించడం మరియు సరిదిద్దడం కోసం, ఈ విధానానికి అనుగుణంగా మా వాటాదారుల ప్రయోజనాలు పరిగణనలోకి తీసుకోవడం ద్వారా ముందుకు సాగడానికి మేము కట్టుబడి ఉన్నాము. ఈ నిబద్ధతలో భాగంగా, క్రింది మానవ హక్కుల అంశాలకు మేము ప్రాధాన్యత ఇస్తాము:

- ***బాల కార్మికులు:*** బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు యూనివర్సల్ కట్టుబడి ఉంది. పిల్లలు బలహీనులు కావడంతో వారు దోపిడీకి గురవుతుంటారు మరియు తరచుగా వారు తమను తాము రక్షించుకోలేరు. బాల కార్మికులు తరచుగా పాఠశాలకు హాజరు కాలేరు. ఇది పిల్లల విద్యా హక్కు ఉల్లంఘన క్రిందకు వస్తుంది. బాల కార్మికులను పనిలో నియమించడాన్ని యూనివర్సల్ నిషేధించింది మరియు బాల కార్మిక వ్యవస్థను మరియు దాని మూల కారణాలను నిర్మూలించడం కోసం మా సరఫరా గొలుసులోని పక్షాలను మేము పర్యవేక్షిస్తాము మరియు వారితో కలసి పని చేస్తాము.

- ***వెట్టిచాకిరి:*** నచ్చిన ఉపాధి ఎంచుకోవడం, మంచి పని పరిస్థితుల్లో పనిచేయడం, స్వేచ్ఛగా వ్యవహరించడం, మరియు సెలవు రోజులను ఆస్వాదించడం అనే హక్కు ప్రతిఒక్కరికీ ఉందని యూనివర్సల్ విశ్వసిస్తుంది. యూనివర్సల్ తన సంస్థలో ఎలాంటి వెట్టిచాకిరిని సహించదు మరియు మా సరఫరా గొలుసులోని సరఫరాదారులు మరియు ఇతరుల నుండి కూడా అదే విధానాన్ని ఆశిస్తుంది. తన సరఫరా గొలుసులో బలవంతంగా లేదా చెరబట్టిన కార్మికులతో సహా వెట్టిచాకిరి కార్మికులు పనిచేసే ప్రమాదం గుర్తించడానికి యూనివర్సల్ ఎల్లప్పుడూ ప్రమాద మదింపులు చేపట్టడంతో పాటు నివేదించే యంత్రాంగాన్ని నిర్వహిస్తుంది, మరియు అలాంటి ప్రమాదం మరియు దాని మూల కారణాలను నివారించడానికి, పరిష్కరించడం, తగ్గించడం మరియు తొలగించడం కోసం చర్యలు అమలు చేస్తుంది.

- ***సురక్షిత పని పర్యావరణం:*** యూనివర్సల్‌లో ఆరోగ్యం మరియు భద్రతకు అత్యంత కీలక ప్రాధాన్యం ఇవ్వబడుతుంది. మా ఉద్యోగుల రక్షణకు అవసరమైన వనరులు మరియు పెట్టుబడులనేవి మా వ్యాపారంలో కీలక భాగంగా ఉంటాయి, మరియు మా పని వాతావరణం మెరుగుపరచడానికి మరియు మా భద్రతా పద్ధతులు రూపొందించడానికి మేము నిరంతరం పని చేస్తుంటాము. మా సరఫదారులు కూడా వారి సొంత కార్మికులకు సురక్షితమైన పని పర్యావరణం కల్పించాలని మేము ఆశిస్తాము. సరఫరాదారులకు మద్దతు అవసరమైనప్పుడల్లా రక్షణ ఉపకరణాలు, శుభ్రమైన నీళ్లు, వైద్య సహాయం మరియు వసతి అందించడానికి మేము పనిచేస్తాము.

- ***సముచిత మరియు సమాన గౌరవం:*** ఉద్యోగ సమానత్వం ప్రోత్సహించడం ద్వారా, ఒక విభిన్న మరియు సమ్మిళిత కార్మిక శక్తిని నిర్వహించడాన్ని యూనివర్సల్ విశ్వసిస్తుంది. జాతి, లింగం, రంగు, జాతీయత లేదా సామాజిక మూలం, జాతి, మతం, వయస్సు, వైకల్యం, లైంగిక ధోరణి, లింగ గుర్తింపు లేదా వ్యక్తీకరణ, రాజకీయ అభిప్రాయం లేదా వర్తించే చట్టం ద్వారా రక్షించబడుతున్న ఏదైనా ఇతర హోదాల ఆధారంగా లేదా ఆ విధమైన

వివక్షతో సంబంధం లేకుండా సామర్థ్యాల ఆధారంగా మాత్రమే వ్యక్తిగత నిర్ణయాలు తీసుకోవాలని యూనివర్సల్ విశ్వసిస్తుంది. మేము కార్యకలాపాలు నిర్వహించే ప్రతి ప్రాంతంలోనూ స్థానికులను పనిలో నియమిస్తాము మరియు తగిన కార్యక్రమాలతో ఉద్యోగి శ్రేయస్సు కోసం కృషి చేస్తాము. యూనివర్సల్ ఈ విధానాన్ని మన సరఫరాదారులకు కూడా సూచిస్తుంది మరియు వారు తమ కార్మికులతో వ్యవహరించే తీరును పర్యవేక్షిస్తుంది. గౌరవం మరియు మర్యాదపూర్వక ప్రవర్తన ఆశించడానికి వ్యక్తులందరూ అర్హులేనని మేము విశ్వసిస్తాము, మరియు ఎదుటివారిని కించపరచడం లేదా దుర్వినియోగం లేదా అవమానపరిచే ప్రవర్తనను మేము అనుమతించము. అలాంటి ఏదైనా అనుచిత ప్రవర్తనను గుర్తిస్తే, దాని మూల కారణాన్ని గుర్తించడంతో పాటు దాని పరిష్కారానికి అవసరమైన పద్ధతులు అనుసరించడం జరుగుతుంది.

- ***సంఘటితమయ్యే స్వేచ్ఛ:*** సంఘటితంగా ఉండడం మరియు తమ సమస్యల పరిష్కారం కోసం కలసి పోరాడడం కార్మికుల హక్కు అని యూనివర్సల్ విశ్వసిస్తుంది. యజమానులు మరియు కార్మికుల మధ్య నిర్మాణాత్మక మరియు పారదర్శక చర్చలను యూనివర్సల్ విశ్వసిస్తుంది, మరియు ప్రతీకారం గురించిన భయం లేకుండా న్యాయమైన పని పరిస్థితులు ప్రోత్సహించే మరియు మెరుగైన సంభాషణను సులభతరం చేసే సంఘాలను స్వాగతిస్తుంది.

- ***చట్టానికి అనుగుణంగా వ్యవహరించడం మరియు దానిని కాపాడడం:*** తాము పనిచేసే ప్రాంతాల్లో వర్తించే చట్టాలను అనుసరించాలి మరియు వాటిని సమర్థించాలని యూనివర్సల్ విశ్వసిస్తుంది. మా విధానం కంటే వర్తించే చట్టం మరింత కఠినంగా ఉంటే, ఆ వర్తించే చట్టానికే మేము కట్టుబడి ఉండాలి. చట్ట ప్రక్రియను మేము విశ్వసిస్తాము మరియు ఏదైనా ఉపాధి లేదా క్రమశిక్షణ ప్రక్రియలో స్థానిక చట్టాన్ని అనుసరిస్తాము. అవసరమైన చర్యలు మరియు డేటా బదిలీ ఒప్పందాలను శ్రద్ధగా వర్తింపజేయడం ద్వారా ఉద్యోగులు మరియు సరఫరాదారులకు సంబంధించిన డేటా గోప్యతా చట్టాలను సమర్థించాల్సిన అవసరాన్ని కూడా యూనివర్సల్ విశ్వసిస్తుంది. యూనివర్సల్ తన ఈ విధానాన్ని సరఫరాదారులకు కూడా విస్తరిస్తుంది మరియు ఉద్యోగుల పట్ల వారి ప్రవర్తనను పర్యవేక్షిస్తుంది, మరియు సరఫరాదారులు వారి వ్యాపార పద్ధతుల్లో స్థానిక చట్టాలను పాటించేలా చూస్తుంది.

**ఆందోళనల పరిష్కారం**

మా కార్యకలాపాలు మరియు సరఫరా గొలుసులోని ఏవైనా మానవ హక్కుల ప్రభావాలను నివారించడానికి మేము ప్రయత్నిస్తాము. అలాంటి ప్రభావాలు ఏవైనా గుర్తిస్తే, వాటి పరిష్కారానికి మేము కట్టుబడి ఉన్నాము. మా కార్యకలాపాలు లేదా సరఫరా గొలుసులో మానవ హక్కులకు సంబంధించిన ఆందోళనలు లేదా వేదనలు చోటు చేసుకుంటే, స్థానికంగా గుర్తించబడిన ఫిర్యాదు యంత్రాంగానికి నివేదించాలి. మా అన్ని కార్యకలాపాలు మరియు సరఫరా గొలుసుల కోసం ఇలాంటి యంత్రాంగాలకు ప్రాప్యతను మెరుగుపరచడానికి మేము కట్టుబడి ఉన్నాము. మానవ హక్కులకు సంబంధించిన ఆందోళనలను నివేదించడం గురించి మా అధికారులు, డైరెక్టర్లు మరియు ఉద్యోగులతో పాటు మా సరఫరా గొలుసులోని పక్షాలకు అవగాహన కల్పించడానికి కూడా మేము కట్టుబడి ఉన్నాము.

మానవ హక్కుల ఆందోళనలు లేదా వేదనల గురించి సరైన విశ్వసనీయ నివేదికలు తయారు చేసే వ్యక్తుల మీద యూనివర్సల్ ప్రతీకారానికి పాల్పడదు.

**మరింత ముందుకు**

మానవ హక్కుల మీద శ్రద్ధ వహించడమనేది ఒక నిరంతర ప్రక్రియ. ఈ విధానానికి ఆదరణ అందించడం కోసం మేము మా ప్రయత్నాలు కొనసాగించే సమయంలో, అదనంగా దృష్టి కేంద్రీకరించాల్సిన అంశాలు ఏవైనా ఉంటే, వాటిని కూడా మేము పరిష్కరిస్తాము, మా వ్యాపార కార్యకలాపాలు లేదా ఆపరేటింగ్ పరిసరాల్లోని ఏవైనా మార్పులను మేము మదింపు చేస్తాము. అలాగే, అవగాహన మరియు ప్రభావ మార్పు సృష్టించడం కోసం ఇతర సంబంధిత వాటాదారులతో కలిసి పని చేస్తాము. ఒక ప్రపంచ స్థాయి కంపెనీగా, మా స్థానిక బృందాలు స్థానిక ఆపరేటింగ్ వాతావరణానికి అనువైన స్థానిక విధానాలు మరియు కార్యక్రమాలు అభివృద్ధి చేస్తాయి మరియు వాటిని నిర్వహిస్తాయి, సంస్థాగత వనరులకు కట్టుబడి ఉంటాయి, ఈ విధానానికి, మా సంబంధిత కార్యక్రమాలు మరియు పద్ధతులు, మరియు వర్తించే చట్టాలకు కట్టుబడి ఉండడం కోసం మా సరఫరా గొలుసులోని మా కార్మికులకు మరియు మూడవ పక్షాలకు అవగాహన మరియు శిక్షణ అందిస్తాయి. యూనివర్సల్ కార్పొరేషన్ నామినేటింగ్ మరియు కార్పొరేట్ గవర్నెన్స్ కమిటీ ద్వారా ఈ విధానం క్రమం తప్పకుండా సమీక్షించబడుతుంది మరియు అవసరమైన పక్షంలో సవరించబడుతుంది.